Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 80 | Sunday 23.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 80 | ఆదివారం 23. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును


సంప్రదించండి సెల్: 9440815774

## రైతులు నష్టపోకుండా....

# ప్రత్యేక చర్యలు

### రైతులకు ట్రేడర్స్.... ఇబ్బందులు కలిగించొద్దు

### మిర్చి రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు కీలక సమావేశం




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. మిర్చి ధర నిర్ణయించాలని వైఎస్సార్సీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం మిగతా 2 లో

## కాంగ్రెస్‌తో బీసీల భవిష్యత్...

# అంధకారమే

### : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వినాయక నగర్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని మిగతా 2 లో

## నేటి గ్రూప్2 పరీక్ష...

# వాయిదా..

### ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. రేపు (23వ తేదీ) నిర్వహించాల్సిన పరీక్షను కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ సెక్రటరీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. హై కోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి మిగతా 2 లో

## రేవంత్ చేతగాని తనానికి...

# నిదర్శనం

### : హరీశ్‌రావు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి మిగతా 2 లో

## కాణిపాకం వినాయకుడు శ్రీశైల మల్లన్నకు...

# పట్టువస్త్రాలు సమర్పణ



శ్రీశైలం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా శనివారం ఉదయం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలకు కాణిపాకం మిగతా 2 లో

## అర్ధరూపాయికి...

# టమోటా...!

కర్నూలు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** టమాటా ధరలు రోజురోజుకూ పతనం అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కిలో రెండు రూపాయలకు కూడా మార్కెట్ లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం లేదు. మొన్నటి వరకూ కిలో నలభై నుంచి యాభై వరకూ బయట మార్కెట్ లో పలికిన టమాటా ధర నేడు పది రూపాయలకు పడిపోయింది. టమాటా తినే వినియోగదారులకు ఇది లాభదాయకమే అయినప్పటికీ, దానిని పండించే రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తికొండ, మదనపల్లి మార్కెట్ లో కిలో టమాటా ధర అర్థ రూపాయికి కూడా కొనేవారు లేరు. దీంతో టమాటా పండించిన రైతులు మిగతా 2 లో





## కాంగ్రెస్ పాలనపై దమ్ముంటే అసెంబ్లీలో...

# చర్చ పెట్టు..

### రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రేవంత్ రెడ్డి ఇప్పటికైనా రంకెలు వేయడం మానేసి దమ్ముంటే కాంగ్రెస్ పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే మా సవాల్‌ను స్వీకరించాలని కేటీఆర్ అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ముందు.. అసెంబ్లీ సమావేశాల్లోనే నీ బట్టలు విప్పుతాం.. మేం చెప్పినవి తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మిగతా 2 లో

## ఫైబర్‌నెట్ లో చంద్రబాబు...

# భారీ అవినీతి : గౌతమ్ రెడ్డి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ ను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఫైబర్ నెట్ ను లాభాల బాటలోకి తెచ్చామని... అలాంటి సంస్థను నాశనం చేసేందుకు యత్నిస్తున్నారని మిగతా 2 లో



# సంపాదకీయం

## ఇండియానే ఊపేస్తున్న చావా...

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహరాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహరాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహరాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహరాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహరాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది.చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు.దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహరాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘలులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహరాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘులుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి.ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు. 1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కే.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు.ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘులులకు అందించాడు. వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహరాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు.శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు.

## కాంగ్రెస్ పాలనపై దమ్ముంటే అసెంబ్లీలో...

మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కూడా పూర్తిగా ఆరు గ్యారెంటీలు అమలు చేసిన దగ్గరే పోటీ చేయాలి అనవచ్చు. పూర్తిస్థాయి రుణమాఫీ అయిన దగ్గర.. రైతుబంధు వచ్చిన దగ్గర ఆడబిడ్డలకు 2500 వచ్చిన దగ్గర పెంచిన పెన్షన్లు ఇస్తున్న దగ్గర మాత్రమే కాంగ్రెస్ పోటీ చేయాలి. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తా అన్న దగ్గర ముఖ్యమంత్రి ఓట్లు అడగాలి. ఇప్పటికే స్టార్టర్లు, మీటర్లు, డోర్లు ఎత్తుకపోతున్నరు. రేపు రేపు ఆడబిడ్డల పుస్తెలతాడు కూడా రేవంత్ రెడ్డి ఎత్తుకపోతడు అని కేటీఆర్ పేర్కొన్నారు. తన చేతగానితనంతో కేవలం ఒక్క సంవత్సరంలోనే అన్ని రంగాలను రేవంత్ రెడ్డి సావు దెబ్బ కొట్టిండు. ఇది రాష్ట్ర ఆర్థిక లోటు కాదు.. రేవంత్ రెడ్డి వల్ల వచ్చిన తలపోటు. రాష్ట్రంలో కొత్త నిర్మాణాల పైన ఒక్క స్క్వేర్ ఫీట్‌కి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచి తెలంగాణ దివాలా తీస్తుందని ఒకటే తీరుగా ప్రచారం చేసిండు. ముఖ్యమంత్రి, మంత్రులు తెలంగాణ నాశనమైందని చెప్తూ వస్తున్నారు. తన సొంత రాష్ట్రానికి క్యాన్సర్ వచ్చిందని చెప్పిన దివాళా కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కడే అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ మాటలు హాస్యాస్పదం : కేటీఆర్**

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రమాద ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నాలుగు రోజులు క్రితమే మొదలయిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో జరిగిన ప్రమాదాన్ని దాచిపెట్టడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు వారి ఆలోచనలకు అద్దం పడుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రమాదం పొద్దున్న 8:30 గంటలకు జరిగితే మధ్యాహ్నం వరకు ప్రభుత్వంలో చలనం లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఇప్పటి వరకు ఎంతమంది కార్మికులు చిక్కుకున్నారో కూడా తెలియని స్థితిలో యంత్రాంగం ఉందని కేటీఆర్ తెలిపారు. సీపేజ్ వచ్చింది, అందుకే కూలింది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. సీపేజ్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎందుకు పాటించాలేదు? సుంకిశాల ప్రమాదంలా దాచిపెట్టే ప్రయత్నం చెయ్యకుండా.. ఇప్పటికైనా ఎంతమంది కార్మికులు లోపల ఇరుక్కున్నారు, వారిని రక్షించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారో వెంటనే చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## అర్థరూపాయికి...

కనీసం తాము పండించిన దానికి పెట్టుబడి రాకపోవడంతో మార్కెట్ బయట పారేసి వెళుతున్నారు. మరికొందరు రైతులు మాత్రం పొలాల్లోనే పశువుల మేతగా టమాటాను వదిలేస్తున్నారు. టమాటా కోయడానికి రైతులు కూలీలకు చెల్లించాల్సిన మొత్తం కూడా రాదని తెలియడంతో దానిని కోయడం అనవసరమని పొలాల్లోనే వదిలేస్తున్నారు. పశువులకు మేతగా తీసుకెళ్లవచ్చని కొన్ని చోట్ల పశువుల కాపర్లకు రైతులు చెబుతున్నారు. దీంతో టమాటా ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరు మాసం నుంచి టమాటా దిగుబడులు ఎక్కువగా వస్తుంటాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి అవుతుంటాయి. అందుకే కావాల్సిన దానికన్నా ఎక్కువ టమాటా మార్కెట్‌లోకి వస్తుంది. దీని వల్ల ధరలు పడిపోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాటా ధరల రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఏపీ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. టమాటాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ చర్యలను ప్రారంభించింది. అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం టమాటా కోనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయల చొప్పున వెయ్యి క్వింటాళ్ల టమాటా కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, గుంటూరు రైతుబజార్లలో టమాటా విక్రయాలు చేపట్టారు. నాఫెడ్, ఏసీసీఎఫ్ ద్వారా ఆపరేషనల్ ఖర్చులు భరించేలా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కిలో టమాటాపై పది రూపాయల నుంచి పదిహేను రూపాయల గిట్టుబాటు ధర అందేలా ఏపీ వ్యవసాయశాఖ చర్యలు ప్రారంభించింది. కానీ ఇప్పటికీ రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని చెబుతున్నారు. తమిళనాడు, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో విక్రయించేలా కేంద్రంతో చర్చలు ప్రారంభించింది.

## రేవంత్ చేతగాని తనానికి...



నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మళ్లా తెలంగాణ సెంటిమెంట్...



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: రాజకీయాల్లో నేతల ప్రతీ మాటకు ఓ లెక్క ఉంటుంది. కొద్ది మంది తమ మాటల ద్వారా ప్రజల్ని తమ వైపు తిప్పుకుంటారు. మరి కొద్ది మంది నేతలు తమ మాటల ద్వారా ప్రత్యర్థి నేతలను, పార్టీలను ఢిఫెన్స్‌లోకి నెడతారు. మరి కొద్ది మంది నేతలు మాట జారి వివాదస్పదమై సెల్ఫ్ డిఫెన్స్‌లోకి జారుకుంటారు. అలాంటి వ్యాఖ్యలతో పార్టీకి, ప్రజలకు ఓ సంకేతాన్ని పంపుతారు ఇంకొందరు. ఇదంతా ఎందుకంటే రాజకీయ నేతలకు ప్రధాన ఆయుధం వారి మాటలే. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయమయ్యాయి. ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని కేసీఆర్ వాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కాకతాళీయంగా చేసినవి కాదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. చాలా ఆచితూచి ప్రయోగించిన పాత అస్త్రంగా కేసీఆర్ రాజకీయాలన్ని దగ్గరి నుంచి చూస్తోన్న విశ్లేషకులు చెబుతున్నారు. విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ చంద్రబాబు పాలన నాటి రోజులను గుర్తు చేశారు. కరెంటు కోతలు, కరెంటు ఛార్జీల పెంపు, ఉద్యమం నాటి పరిస్థితులను చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తాను తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకోవాల్సి వచ్చింది, కనీసం తన పార్టీకి కార్యాలయం దొరకనీయకుండా చంద్రబాబు చేశారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జల దృశ్యంలో తన ఇంటినే కార్యాలయంగా ఇస్తే దాన్ని చంద్రబాబు కూల్చివేశారని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ప్రాంతానికి చంద్రబాబు ప్రధాన శత్రువు అని చెప్పే ప్రయత్నం చేశారు కేసీఆర్. చంద్రబాబు అడుగుపెడితే అవే పరిస్థితులు పునరావృతం అవుతాయని హెచ్చరికను పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపే ప్రయత్నం చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి శాసన సభ ఎన్నికల్లోను కేసీఆర్ ప్రధాన ప్రచారాస్త్రం చంద్రబాబే. తెలంగాణను అడ్డుకున్న వ్యక్తిగా చంద్రబాబును ఆ ఎన్నికల్లో కేసీఆర్ చిత్రీకరించారు. తెలంగాణను అడ్డుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించిన చంద్రబాబు తిరిగి తెలంగాణ రాజకీయాల్లోకి ఎలా రానిద్దామంటూ ప్రతీ సభలో కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. ఈ ప్రచారం ప్రజల్లోనీ తీవ్ర చర్చ రెకెత్తించింది. కేసీఆర్ ఎత్తుగడ ఫలించింది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెజార్టీ స్థానాలు గెల్చుకోని అధికారంలోకి వచ్చింది.2018లో కూడా చంద్రబాబును టార్గెట్ చేస్తూ ప్రచారం చేశారు. ఆయన టార్గెట్‌గానే కేసీఆర్ ప్రతి సభలో విమర్శలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణపై పెత్తనం చేయడానికి వస్తున్నారని తీవ్ర స్థాయిలో సెంటిమెంట్ రగిల్చారు. అప్పుడు కూడా చంద్రాస్త్రంతోనే కేసీఆర్ పవర్‌లోకి వచ్చారు. అధికారం కోల్పోయి ఏడాదిన్నర అవుతున్న టైంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం వేదికగా కేసీఆర్ చంద్రబాబు అస్త్రాన్ని బయటకు తీశారు. తిరిగి ఎన్డీఏ పేరుతో చంద్రబాబు తెలంగాణలో రాజకీయాలు చేయనున్నారని ఇది తెలంగాణ ప్రాంతానికి నష్టం చేస్తోందని చెప్పేందుకు కేసీఆర్ విమర్శలు చేశారు. ఓవైపు చంద్రబాబు ఏపీ సీఎంగా ఉంటూ, తెలంగాణలో రాజకీయాల్లో కూడా అడుగుపెడితే తెలంగాణాకు అన్యాయం, ఏపీకి లాభం జరుగుతుందన్న లాజిక్‌ను వాడే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్.ఎన్డీఏలో చక్రం తిప్పే పరిస్థితుల్లో ఉన్న చంద్రబాబు, తెలంగాణలోకి రానిస్తే కేంద్రం నుంచి వచ్చేవి రాకుండా అడ్డుపడే అవకాశం ఉంటుందని, గోదావరి, కృష్ణా జలాలను తరలించుకునే అవకాశం ఉందని అందుకే కేసీఆర్ ఈ వాఖ్యలు చేసినట్లు గులాబీ ముఖ్య నేతలు చెబుతున్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ సీఎంగా ఉండటంతో చంద్రబాబుకు అడ్డు లేకుండా పోతుందని అందుకే కేసీఆర్ ముందు చూపుతో చేసిన వ్యాఖ్యలగా బీఆర్ఎస్ నేతలు విశ్లేషిస్తున్నారు. ఎన్డీఏ పేరుతో తెలంగాణలోకి చంద్రబాబు రాకుండా చేసే ప్రచారం కేసీఆర్ చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రచారంతో తెలంగాణ ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేకేత్తించవచ్చున్నది ఆయన వ్యూహంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2014, 2018లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలవడానికి కారణం తెలంగాణలో చంద్రబాబు ప్రచారం చేయడమే అన్న విశ్లేషణలు ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు తెలంగాణలో తిరిగితే అది కేసీఆర్‌కు ప్లస్ అవుతుందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఇదే జరిగితే మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అది కేసీఆర్‌కు సెంటిమెంట్ అస్త్రంగా మారనుందని అంటున్నారు. ఇదే వ్యూహంతో కేసీఆర్ చాలా ఆలోచించే ఈ వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

## కాణిపాకం వినాయకుడు ...



వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఆలయ అధికారులు పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం ఈవో కే పెంచలకిశోర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా.. శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ఘన స్వాగతం పలికారు. అక్కడే పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత మేళతాళాలు, వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రవేశం చేసి.. స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాణిపాకం ఆలయ స్థానాచార్యులు ఫణికుమారశర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నపూర్ణయ్య, పర్యవేక్షకులు కే కోదండపాణి పాల్గొన్నారు.

## నేటి గ్రూప్2 పరీక్ష...

వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది.

**అభ్యర్థుల ఆందోళన..**

కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా.. పరీక్షలను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్-2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. 2023 డిసెంబరు 7వ తేదీన ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, ఏపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందని, ఈ విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని తెలిపారు.

**హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు..**

సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు-2 మెయిన్స్ పరీక్షను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది. పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించింది. అలాగే న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌తో బీసీల భవిష్యత్...

కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఫైబర్‌నెట్ లో చంద్రబాబు...

గౌతమ్ రెడ్డి విమర్శించారు. 2014-19లోనే ఫైబర్ నెట్ లో చంద్రబాబు భారీ అవినీతి చేశారని... దీనిపై తమ హయాంలో విచారణ జరిపించామని తెలిపారు. చంద్రబాబు అవినీతి, అక్రమాలను సీఐడీ నిరూపించిందని చెప్పారు. ఫైబర్ నెట్ ప్రతి కాంట్రాక్టులో అవినీతి జరిగిందని అన్నారు. ఇప్పుడు సీఎం అయిన తర్వాత తన మీద ఉన్న కేసులను చంద్రబాబు మాఫీ చేయించుకుంటున్నారని తెలిపారు.

## రైతులు నష్టపోకుండా....

వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్రి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు. ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం చెప్పనున్నట్లు తెలిస్తోంది. అయితే మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోంది. అటు ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించారు. అలాగే శనివారం ట్రేడర్లతో కూడా సీఎం భేటీ అవడంతో మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని భావించవచ్చు. ఈ ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను వేశారు రైతులు. ఆ కొరత ఉన్నప్పటికీ గత ఏడాది నుంచి గోడౌన్‌లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి. ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

## ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు

- దివ్యాంగ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐ ఎ ఎస్





**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 22:** ప్రతిభ కు వైకల్యం అడ్డు కాదని,పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దివ్యాంగ క్రీడాకారులు నిరూపించారంటూ వారిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు.శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరం నందు 2025 ఫిబ్రవరి 2 నుండి ఆరో తేదీ వరకు గుంటూరు మంగళగిరి లో జరిగిన పారా స్పోర్ట్స్ స్టేట్ లెవెల్ అసోసియేషన్ (విభిన్న ప్రతిభావంతులు) వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన దివ్యాంగ క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి చేతుల మీదు గా ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందు కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగ క్రీడాకారులు ఎంతో పట్టుదల,కృషి తో ప్రతిభ ను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని జాతీయస్థాయి పోటీలలో కూడా ఇలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించాలని సూచించారు. దివ్యాంగ క్రీడాకారుల అభ్యర్థన మేరకు రూ.25 వేల విలువ చేసే స్పోర్ట్స్ మెటీరియల్ ను మరియు వీల్ చైర్ ను కూడా అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి బాలాజీ,పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ బాబు, కోకో అసోసియేషన్ ప్రెసిడెంట్ శరత్ సంబంధిత అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిడమే...

## స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యం

- తిరుపతి జిల్లా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్




**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** శ్రీకాళహస్తి పాఠశాల స్థాయిలో చదువు తున్న విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యమని జిల్లావిద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠాశాలలో జరుగు తున్న గైడ్ కెప్టెన్ల ట్రెనింగ్ క్యాంపును క్యాంపును అయన సందర్శించారు. అనంతరం స్కౌట్స్ ఉద్యమ వ్యవస్థా పకులు లార్డ్ మౌంట్ బేడన్ పావెల్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తం గా సంఖ్యలో గైడ్ కెప్టెన్ ట్రెనింగ్ తీసుకోవడం శుభపరిణా మని అన్నారు. ట్రెనింగ్ తీసుకున్న ప్రతి గైడ్ కెప్టెన్ పాఠశాల యూనిట్ ప్రారం భించి, విద్యార్థినులకు నైతికత, దేశభక్తి, సేవభావం వంటి ఉన్నత లక్షణాలను అలవరిచేలా కృషి చేసి,ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల న్నారు.ఈ కార్యక్రమంలో లీడర్ ట్రెనర్ శకుంతలమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. కుప్పిరెడ్డి, అసిస్టెంట్ ట్రెనర్ ధనలక్ష్మి,ఎంఈఓభువనేశ్వరి, కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు,జిల్లా కార్య దర్శి ఎం. జయ రామ,అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు, డిఓసీ సతీ సావిత్రి, స్కౌట్ మాస్టర్ హేమ కుమార్, యూత్ చైర్మన్ అజారుద్దీన్, ఏఎంఓ శివశంకరయ్య, స్కౌట్ మాస్టర్లు యోగనందం, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా జరిగిన 58వ సంవత్సర వీరాంజనేయ స్వామి...

## పుష్ప పల్లకి సేవ



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** శుక్రవారం రాత్రి వీకోటాలో జరిగినటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి పుష్ప పల్లకి సేవ కని విని ఎరగని రీతిలో అతి వైభవం గా నిర్వాహకులు భక్తుల సహాయ సహకా రాలతో నిర్వహించినారు. వీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి ను పురస్కరించుకొని వీ కోటలో కోలాటాలు, పండరి భజనలు, రామ భజనలు మరియు బుట్ట బొమ్మ ఆటలు, మేళ తాళాలు మరియు డప్పుల వాయిద్యాల మధ్య స్వామి వారి పల్లకి సర్వాంగ సుందరంగా బజారు మార్గంలో నుండి కచారి రోడ్డు మీదుగా నాలుగు మాడవీధులలో ఆంజనేయస్వామి పల్లకిపై ఊరేగి భక్తులను సాక్షాత్తు పరిశీలిస్తూ, భక్తులకు ఆశీర్వాదాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా పట్టణంలో గాని, జాతరలో గాని, దుకాణాల వద్ద గాని ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు,పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు, వీకోట సర్కిల్ పోలీస్ స్టేషన్ వలయాధికారి సోమ శేఖర్ రెడ్డి తమ సిబ్బందితో పట్టణం నలు మూలల గట్టి బందోబస్తు ఏర్పాటు చేయించి ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వేగవంతం చేసి, కొంత మంది పోలీస్ సిబ్బంది.ప్రజలలో కలిసి పోయి ఎక్కడికి అక్కడ గట్టిగా నిఘ ఏర్పాటు చేయించినారు,కావున పట్టణ ములో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా శాంతియుతంగా స్వామి వారి పల్లకి సేవతో పాటు, వ్యాపారస్తుల తమ వ్యాపారాలు కూడా సవ్యంగా సాగడానికి అన్ని విధాల పోలీస్ శాఖ నుండి సహాయ సహకారాలు అందినా యని ఆలయ నిర్వాహకులు, భక్తులు, యువత, ప్రజలు సంతోషం వ్యక్తం చేసినారు.

### జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా...

# కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళదాం

- జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలి
- పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు మరియు రికవరీ పై దృష్టి పెట్టండి
- రికార్డుల స్వచ్ఛీకరణ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
- వ్యవసాయ,పశు సంవర్ధక శాఖల సమన్వయంతో రైతులకు అవసరమైన ఋణాల మంజూరు పై చర్యలు చేపట్టండి

: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్







**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 22:** చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025వ సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరి,వ్యవసాయ, పశు సంవర్థక, సంబంధిత సభ్యులతో జిల్లా సహకార అధికారి కన్వీనర్ సెక్రెటరీగా తొలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళదామని ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. జిల్లా లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలని తద్వారా అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేయాలన్నారు.పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు మరియు రికవరీ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు.జిల్లా లో సహకార సంస్థ మేనేజర్లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని, రైతులకు రుణాల మంజూరులో గల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. వ్యవసాయ భూమికి సంబంధించి రికార్డులు సరిగా లేని పక్షంలో ఋణాలు మంజూరు కావడం లేదని, మండల స్థాయిలో విఆర్ఓ, విఏఓ లు సమన్వయంతో సమస్యకు పరిష్కారం దొరుకు తుందని, అవసరం అయితే జిల్లా స్థాయిలో తహశీల్దార్లతో సమీక్షించి చర్యలు తీసు కుంటామన్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న పరిస్థితులలో సైతం ఋణాలు మంజూరులో జాప్యం జరుగుతుందని, బ్యాంక్ వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. పశువుల పంపకంను ప్రోత్సహించడంలో భాగంగా పాడి రైతులకు బ్యాంక్ ఋణాల పొంది పశువులు కొనుగోలు చేసేలా పశు సంవర్థక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఋణాల మంజూరు పై అవగాహన పెంచేలా విఆర్ఓ లు, విఏఓ లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు.రుణాల మంజూరు మరియు రికవరీ లకు సంబంధించి రికార్డుల స్వచ్ఛీకరణ పై సహకార సంస్థ ఇన్స్పెక్టర్లు స్వయంగా దృష్టి పెట్టి పరిశీలించాలన్నారు. ఎస్.సి, ఎస్.టి రైతులకు సంబంధించి ఋణాల మంజూరుకు సంబంధించి నివేదికను సమర్పించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలన్నారు.పశుసంవర్ధక శాఖకు సంబంధించి ఉన్న కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు రుణాల మంజూరు విధి విధానాలపై అవగాహన కల్పించడం తోపాటు వీరి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు.రైతులకు వ్యవసాయ,పాడి ఆవుల ఋణాలకు సంబంధించి విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్ లు,పంచాయత్ సెక్రెటరీ లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక పరపతి సంఘాల పనితీరు వాటి విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని, విద్యార్థులు కూడా సొసైటీలుగా ఏర్పడేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో భాగంగా అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025న ప్రకటించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి సంబంధిత అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగవర్ధన, డిసిసిబి సీఈఓ శంకర్ బాబు డిపిఓ సుధాకర్ రావు డి ఈ ఓ వరలక్ష్మి వ్యవసాయ పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ డాక్టర్ ప్రభాకర్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వి.కోట మండల సర్వసభ్య సమావేశం

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- ప్రభుత్వాలు శాశ్వతం కాదు - అధికారులే శాశ్వతం వీ కోట ఎంపిపి యువరాజ్




**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 22:** ఈరోజు వీకోట మండల అభివృద్ధి కార్యాలయం లో వీకోట మండల ఎంపీపీ కే యువరాజ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా పలు శాఖల గురించి ఎంపీపీ కే యువరాజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు అధికారులు చేరవేయడం లేదని, అలాగే ప్రజాప్రతినిధుల హక్కులను అధికారులు హరిస్తున్నారని, రైతు విశిష్ట సంఖ్య నమోదు విషయమై వ్యవసాయ శాఖ అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఇటీవల కాలంలో చెరువులు, కాలువలు ఆక్రమణకు గురవుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామ పంచాయతీకి సంబంధం అంటూ చేతులతో దులుపుకోవడంపై సభ్యులు మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుండి చెరువుల్లో అధికార పార్టీ నేతలు మట్టి తోలుకుంటూ ఉంటే సంబంధిత అధికారులు చూచిచూడినట్టు ఉంటున్నారని, ఇతరులు చెరువులో మట్టి తోలుకుంటే అడ్డుపడుతున్నారని, జిల్లా పరిషత్ నిధుల నుండి మరియు మండల పరిషత్ నిధుల నుండి మంజూరైన బోర్లు తవ్వకములో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, వైకాపా పార్టీలు లక్ష్యంగా చేసుకొని ఏళ్ల తరబడి వారి స్వాధీనంలో ఉన్న ఇదివరకే తవ్వని బోరుబావుల ప్రక్కనే బోర్లు తవ్వాలని కూటమి నేతలు పట్టు పట్టడం కక్ష సాధింపు చర్యలకై సర్పంచులు ఎంపీటీసీలు కాదని కూటమినేతలకు పనులు అప్ప చెప్పడం తగదని ఎంపీపీ హితవు పలికినారు. ఉద్యాన శాఖ మామిడి రైతులకు రాయితీ క్రింద కవర్లు అందజేస్తే సరిపోదని సస్యరక్షణ ఉత్పాదకాలు సరఫరా చేయాలని నిలదీశారు.

### కుప్పం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

# స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి

- పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారిసౌజన్యంతో రక్తదాన శిబిరం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** కుప్పం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మరియు పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా. ఎ .మహేష్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టామని, రక్తదానం అనేది ఒక ప్రాణాన్ని నిలబెడుతుందని అటువంటి కార్యక్రమాన్ని తాము చేయడం ఎంతో సంతోషంగా ఉందని అందుకు సహకరించిన రక్త దాతలకు ఆసుపత్రి సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజు, స్థానిక బి ఆర్ డి ఆసుపత్రి వ్యవస్థాపకులు డా. సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం అనేది ఎంతో గొప్పదని, ప్రస్తుత కాలంలో కూడా రక్తదానంపై మూఢనమ్మకాలు పెంచుకొని చాలామంది రక్తదానం చేయడానికి భయపడుతున్నారని కానీ రక్తదానం చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటామని అదేవిధంగా మునుపటికన్నా చురుగ్గా మన చేసుకోగలుగుతామని కాబట్టి ఎటువంటి ఆపోహాలు పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా వారు యువతకు తెలిపారు. ముఖ్యంగా 30 మంది రక్తదానం చేసిన రక్త దాతలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లను అందించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపర్డెంటెంట్ డా. విజయాకుమారి మాట్లాడుతూ తమ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినటువంటి లయన్స్ క్లబ్ వారికి అదేవిధంగా రక్తదాతలకు ఆమె అభినందనలు తెలిపారు. యువత ఈ విధంగా స్వచ్ఛంద కార్యక్రమాలకు రావడం వలన యువతలో సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.హరిప్రియ , లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, రవీంద్రనాథ్, సెంథిల్, లెనిన్, కృష్ణమూర్తి, హరి, పిఈఎస్ ఆసుపత్రి సిబ్బంది, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

### వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా...

## చేతి బోర్లు ఏర్పాటు : సర్పంచ్ గోవింద్



**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** వేసవికాలంలో త్రాగునీరు కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చేతి బోర్లను ఏర్పాటు చేస్తున్నానని బొమ్మయపల్లి సర్పంచ్ గోవింద్ అన్నారు.చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో బొమ్మలపల్లి పంచాయతీలో సుమారు 13 చేతి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ గోవింద్ తెలిపారు.వేసవికాలంలో త్రాగునీరు బోర్లు కు విద్యుత్తు అంతరాయం కలిగినప్పుడు ప్రజలు తాగునీరుకి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో చేతి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ గోవింద్ తెలిపారు. ప్రజలకు ఏ అవసరమొచ్చిన అందుబాటులో ఉంటానని సర్పంచి గోవింద్ అన్నారు.

### గ్రీన్ అంబాసిడర్‌ల...

## సమస్య పరిష్కరించాలి





**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** శ్రీ అంబాసిడర్ల సమస్య పరిష్కరించాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు గ్రీన్ అంబాసిడర్ జిల్లా మహాసభ సందర్భంగా రెండవ రోజు ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటి యుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు. ఈ మహాసభ సందర్భంగా జిల్లాలో ఉన్న గ్రీన్ అంబాసిడర్ కార్మికుల (హరిత రాయబారులు)సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి ఈ మహాసభకు తీర్మా నాలను చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం.గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండిం గ్లో ఉన్న 20 నుంచి 25 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలి. ప్రతినెల 5వ తారీకు జీతాలువేసి ఉద్యోగ భద్రత కల్పించాలి గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నేరుగా వారి అకౌంట్లో జీతాలు వేయాలి. ప్రభుత్వ ఇచ్చిన 680 జీవో ప్రకారం 10000 వేత్తనాలు ఇవ్వాలి.కొన్ని పంచా యితీల్లో పని నుంచి తొలగించిన కార్మికుల ను వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలి. రాజకీయ వేధింపులు మానుకోవాలి. అనం తరం 24 మందితో నూతన జిల్లా సమితిని ఎన్నుకోవడం జరిగింది. గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లాగా అధ్యక్షులు గా రాజేంద్రన్ (నగరి) జిల్లా ప్రధాన కార్య దర్శిగా గోవిందస్వామి (ఎస్ఆర్ పురం) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూర్ణ (పూత లపట్టు) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్ (కార్వేటి నగరం) కోశాధికారిగా విజయ్ కుమార్ (వెదురు కుప్పం) ఉపాధ్యక్షులుగా యేసు పాదం మురళి సహాయ కార్యదర్శు లుగా గిరి వెంకటేశు ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా ఆర్పుద%శీ%,దండమ్మా మనీ సహాయం, రవి,వీరితో పాటు నియోజకవర్గ ఏఐటీ యూసీ నాయకులు జయ కుమారి మోహన్ మంజుల ఇందిరా వరదరాజులు పాల్గొన్నారు.

రాష్ట్ర నూతన డీజీపీ నీ కలిసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ డ మానిటరింగ్ కమిటీ సభ్యులు...

## పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణ



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** అన్నమయ్య జిల్లా పరిధిలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల ను త్వరగా నిష్పక్షపాతంగా విచారణ వేగవంతం చేసి త్వరగా చార్జ్ షీట్ వెయ్యమని సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి సంబంధిత అట్రాసిటీ కేసుల బాధితులకు సత్వర న్యాయం చేయాలని అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణకు ప్రత్యేకంగా గతంలో ఎస్సీ,ఎస్టీ సెల్ కు ప్రత్యేకంగా పోలీస్ శాఖ అధికారి ఉండేవారని ఇప్పుడు లేరని కావున జిల్లా లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నిమిత్తం విచారించేందుకు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేయుటకు తమరు కృషి కృషి చేయాలని పలు అంశాల పైన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పాలకుంట శ్రీనివాసులు తెలియజేశారు.

## ఉయ్యాలవాడకు ఘన నివాళి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి22:** అన్నమయ్య జిల్లా పీలేరు భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్లు విముక్తి కోసం బ్రిటిష్ సైన్యంతో పోరాడి అసువులు బాసిన ప్రథమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాల నరసింహారెడ్డి అని రెడ్డి సంక్షేమ సంఘంరాష్ట్ర నాయకులు పులి సత్య నారాయణ రెడ్డి0 కొనియాడారు.శనివారం ధరణి హెూటల్ ఆవరణములో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ 178 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన్ని కార్యక్రమం చేపట్టారు త్వరలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలికిరి పట్టణంలో ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రెడ్డి,సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి,వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అమర్నాథ్ రెడ్డి, జయ రామి రెడ్డి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి రాజారెడ్డి వెంకట రమణారెడ్డి రాజారెడ్డి ధరణి హెూటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచి కృష్ణమ్మ మృతి దేహానికి...

## నివాళులర్పించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ గుర్రం. కృష్ణమ్మ మృతి దేహానికి నివాళులర్పించిన వెదురుకుప్పం టిడిపి క్లస్టర్ ఇంచార్జి మాజీ మండల అధ్యక్షులు మోహన్ మురళి, నియోజకవర్గ నాయకులు రావిల్ల.దేవరాజు లునాయుడు, మహాభారత ఆలయ ధర్మ కర్త వెంకట్రామిరెడ్డి,నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బి.ఎం.రవి, నియోజక వర్గ ఉపాధ్యక్షులు బోడిరెడ్డి. రామకృష్ణా రెడ్డి,మాజీ సర్పంచి మొగిలయ్య,మండల నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, సుధా, జగ్గయ్య,రవి,దిలీప్ రెడ్డి తదితరులు నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

తడి చెత్త -పొడిచెత్త పై ప్రజలకు...

## అవగాహన కార్యక్రమం



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** వరదయ్యపాలెం గ్రామ పంచాయతీ యందు ఈఓ బసిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు."తడిచెత్త,పొడి చెత్త" పై ప్రజలకు అవగాహనా కల్పించారు. సచివాలయ సిబ్బంది ని రెండు క్లస్టర్ లకు ఒకరిని చొప్పున నియమించి ఉదయం - 06-00 గంటలనుండి ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తూ అవగాహన కల్పించారు.తడిచెత్త ను ఆకుపచ్చ(గ్రీన్ కలర్)రంగు చెత్తకుండీ లోను,పొడిచెత్తను నీలిరంగు (బ్లూ కలర్)చెత్త కుండీ లోని వేసి,గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు (గ్రీన్ అంబాసిడర్) అందించాలని కోరారు.కుళ్ళిపోవు స్వభావం కలిగిన తడిచెత్తతో వర్మీ తయారు చేయుటకు,భూమిలో కుళ్ళిపోని పొడిచెత్తను రిసైక్లింగ్ కు ఉపయోగి స్తారని తెలియజేసారు.గ్రామ ప్రజలు చెత్తను కాలువల్లో గానీ, రోడ్లపై గానీ వేయరాదని అన్నారు.వాతావరణం కాలుష్యం నివారించుటకు గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా గ్రామ పంచాయతీ పరిశు భ్రంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలియజేసారు.

కుప్పం డిగ్రీ కళాశాలలో...

# ఘనంగా 15వ వార్షికోత్సవ వేడుకలు






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** కుప్పం డిగ్రీ కళాశాల 15వ వార్షికోత్స వానికి విశేష అతిథిగా బిసీ ఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లడుతూ యూనివర్సిటీ మరియు సౌత్ జోన్ పరిధిలో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు చదువుతో పాటు వివిద రంగాలలో రాణించటం చాలా ప్రపంశనీయమని విద్యార్థుల తో పాటు ప్రిన్సిపాల్,సిబ్బందిని అభినందించారు. కళాశాలపరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరి చిన విద్యార్థు లకు నగదు బహుమతి అంద జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ దేవ్ తన ఆట పాటలతో అందరి ని అలరింపజేశారు. అతనిని దుశ్శాలవత తో జైర్ పర్సన్ శాంతనాగరాజ్, వైస్ చైర్మెన్ సాగర్ రాజ్,కుప్పం డిగ్రీ కాలేజ్ వైస్ చేరేవ్ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, ఘనం గా సత్కరించారు.కళాశాల వైస్ చేర్మేన్ తన స్వాగత ఉపన్యాసంలో ఈ 15 సంవ త్సరాలలో అంచలం చలుగా ఎదిగిన విదా నాన్ని వివరిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను వన్ డిగ్రీ కాలేజ్ అంది స్తుంది అనటానికి ఈ నియోజకవర్గం లో ఎన్ ఏ ఏ సి గుర్తింపు పొందిన ఏకైక కళా శాల అని, విద్యా విధానంలో ప్రతి ఒక్క అవకాశాన్ని తమ విద్యార్థులకు అందిం చటంలో యాజ మాన్యం ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. ప్రిన్సి పాల్ సుధారాణి మాట్లాడుతూ కళాశాలలో నిర్వ హించే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమా లను ప్రతి విద్యార్థి సద్విని యోగం చేసుకో వలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైలెంట్‌గా జిల్లా టూర్లలలో జగన్

గుంటూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటిపోయింది కానీ ప్రతిపక్ష నేతగా జగన్ తన మార్క్ చూపించడంలో విఫలమయ్యారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఆయనకు లేనప్పటికీ ఏపీలో ఉన్న ఏకైక ప్రతిపక్ష నేత మాత్రం ఆయనే. దానికి తగ్గట్లుగా పోరుబాట ఎంచుకుంటారని.. అనుకున్నారు కానీ ఆయన నింపాదిగా ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే వరకూ వేచి చూడాలని అనుకున్నారు. అందుకే కార్యకర్తలను పరామర్శించేందుకు ఆయన జిల్లాల టూర్ పెట్టుకున్నారు. కానీ దాని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. కానీ ప్రజా సమస్యలపై మాత్రం మెల్లగా పర్యటనలు ప్రారంభించాలని డిసైడయ్యారు. జగన్ రెండు రోజుల కిందట బెంగళూరు నుంచి వచ్చారు. రాగానే విజయవాడలో వంశీ ని జైలులో పరామర్శించారు. అక్కడ ఓ పాప ఆయన కోసం ఏడవడం.. ఆ పాపతో సెల్ఫీ దిగడం వంటి కార్యక్రమాలతో జగన్ మళ్లీ తన రాజకీయం ప్రారంభించారని వైసీపీ నేతలు అర్థం చేసుకునారు. వెంటనే గుంటూరులో మిర్చి రైతుల పరామర్శకు అని వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్క చేయలేదు. అనుమతి లేని పర్యటనకు పోలీసులు కూడాపెద్దగా బందోబస్తు ఏర్పాటు చేయలేదు. ఆక్కడ ఆవేశంగా చంద్రబాబుపై విమర్శలు చేశారు. మిర్చి కోరు కారణంగా ఇబ్బంది పడినప్పటికీ కొంత మంది రైతులతో మాట్లాడి వెళ్లారు. అక్కడ కూడా జగన్ మార్క్ కనిపించింది. జగన ఇటీవలి కాలంలో ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు. వారానికి మూడు లేదా నాలుగు రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. దానికి సంబంధించి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు కానీ ఏపీకి వచ్చిన రోజుల్లో తాడేపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. అయితే ఇక నుంచి ఓ జిల్లా పర్యటనకు వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రజాసమస్యలను తీసుకుని ఆ సమస్య పరిశీలనకు జగన్ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్లాన ను బయట పెట్టలేదు కానీ అన్ ప్లాన్డ్ గానే ఆయన ప్రజల్లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందని కొత్తగా వ్యూహకర్తలు ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అసెంబ్లీకి హాజర్యయేందుకు సిద్ధంగా లేరు. ప్రతిపక్ష నేత హోదా ఇచ్చి చంద్రబాబుతో సమానంగా మాట్లాడే అవకాశం ఇస్తేనే వస్తానని ఆయనంటున్నారు కాబట్టి హాజరయ్యే అవకాశం లేదు. అయితే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆయన సైలెంట్ గా ఉండే అవకాశం లేదు. ఏదో ఓ రాజకీయ కార్యక్రమం పెట్టుకుంటారు. గతంలో ఆయన మాక్ అసెంబ్లీ నిర్వహించాలని అనుకున్నారు. కానీ నిర్వహించలేదు. ఈ సారి జనాల్లోకి వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లలేదో తన వాదన వినిపిస్తూ.. అక్కడి నుంచి ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తానని ఆయన వ్యూహాన్ని ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

# తినోళ్లకు తిన్నంత చికెన్

గుంటూరు, : తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ భయాలు వెంటాడుతున్నాయి. చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వస్తుందనే భయంతో చాలా మంది చికెన్, కోడి గుడ్లకు దూరంగా ఉంటున్నారు. మాంసం, కోడి గుడ్లు బాగా ఉడికిస్తే ప్రమాదం ఉండదని అధికారులు చెప్తున్నప్పటికీ.. జనాల్లో ఆందోళన తగ్గడం లేదు. దీంతో చికెన్ రేట్లు పడిపోయాయి. కోడి గుడ్డు ధర సైతం భారీగా పతనమైంది. చికెన్, కోడిగుడ్ల రేట్లు పడిపోవటంతో కోళ్లఫారం యజమానులు, పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పౌల్ట్రీ ఫెడరేషన్ నివారణ చర్యలకు దిగింది. పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బర్డ్ ఫ్లూపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే గుంటూరులో చికెన్ ఫుడ్ మేళా నిర్వహించారు.పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన చికెన్ ఫుడ్ మేళాకు విశేషమైన స్పందన వచ్చింది. చికెన్ ఫుడ్ మేళాలో నిర్వాహకులు చికెన్ వంటకాలను ఉచితంగా అందజేశారు. ఉడికించిన చికెన్, కోడి గుడ్లు తినడం వల్ల ఇబ్బంది ఉండదని వచ్చిన జనాలకు నిర్వాకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నసీర్ అహ్మద్ సైతం పాల్గొన్నారు. మరోవైపు ఉచితంగా చికెన్ వంటకాలు పంపిణీ చేస్తూ ఉండటంతో ఆహార ప్రియులు చికెన్ ఫుడ్ మేళాకు భారీగా తరలివచ్చారు. దీంతో ప్రాంగణం మొత్తం నిండిపోయింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిర్వాహకులు గేట్లకు తాళం వేయాల్సి వచ్చింది. అటు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో కూడా ఇలాగే ఫ్రీగా చికెన్ పంపిణీ చేశారు. ఉచితంగా చికెన్, కోడిగుడ్ల వంటకాలు పంపిణీ చేశారు. దీంతో ఈ చికెన్ మేళాకు భారీగా జనం క్యూ కట్టారు. సుమారుగా అర కిలోమీటర్ మేర బారులు తీరారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి అదుపులో ఉందని ఏపీ పశు సంవర్ధక శాఖ తెలిపింది. బర్డ్ ఫ్లూ వైరస్ గురించి పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఇటీవల ప్రకటన విడుదల చేశారు.

# తిరుపతి మేయర్ పై అవిశ్వాసం




తిరుపతి : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మార్పులు జరుగుతున్నాయి. తిరుపతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 3 లక్షలపైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 50 డివిజన్లు ఉన్నాయి. 2020లో కొవిడ్ ప్రారంభ సమయంలో కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ధన, ఆర్థిక, అంగ బలంతో 50 డివిజన్లలో 25శాతం మాత్రమే ఎన్నికలు జరిగేలా చేసింది. అప్పట్లో కనీసం నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారి డాక్యుమెంట్లు సైతం లాకెళ్లిన ఘటనలు చూశాం. ఆ సన్నివేశాలను పోలీసులు చూస్తు ఉన్నారు తప్ప ఏమి చేయలేని పరిస్థితి. నామినేషన్లు దాఖలు చేసిన వారివి సైతం పత్రాలు చింపేసి అధికారులను అడ్డం పెట్టుకుని మరీ ఏకగ్రీవాలు చేశారు. ఆ సమయంలో కొవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో ఆ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొవిడ్ పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు 50గాను 48 సొంత చేసుకున్నారు. 1 మాత్రమే టీడీపీ కైవసం చేసుకోగ.. 1 డివిజన్ కార్పొరేటర్ కోర్టును ఆశ్రయించగా ఎన్నికలు లేకుండా పోయింది.50 మంది కార్పొరేటర్లు మేయర్‌గా బీసీ (యాదవ) వర్గానికి చెందిన డాక్టర్ శిరీష ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్ర నారాయణను నిలబెట్టారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం రెండో డిప్యూటీ మేయర్ కోసం జీవో విడుదల చేయగా రెండో డిప్యూటీ మేయర్‌గా అప్పటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని ఎన్నుకున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ తరపున కార్పొరేటర్లు నోరు సైతం మెదపకుండా వారికి కావాల్సింది చేసుకుంటూ కౌన్సిల్ సమావేశం మీడియా సైతం అనుమతి లేకుండా పాలన సాగించారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరపున తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 60వేల పైగా మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 4 కార్పొరేటర్లు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత కొంత మంది కార్పొరేటర్లు సైతం వైసీపీ వీడి కూటమి వైపు మొగ్గు చూపినా తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. అప్పటి వరకు బాగానే ఉన్నా మేయర్ తన పదవితో ఎమ్మెల్యే సహా ఎవర్నీ మాట్లాడనీయకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కార్పొరేటర్లను టార్గెట్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమి కారణంగా రెండో డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ పోస్టు ఖాళీ కావడంతో ఇటీవల డిప్యూటీ మేయర్ పోస్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు జరిగాయి. ఈ డ్రామా మధ్యే 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ ముని కృష్ణ డిప్యూటీ మేయర్ ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక తరువాత తొలి తిరుపతి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ ముని కృష్ణ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆ తరువాత బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం అజెండా అంశాలు చర్చకు వచ్చాయి. తన ముందే డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా అధికారులు దౌర్జన్యానికి దిగారని వారిపై చర్యలు తీసుకోవాలని మేయర్ డాక్టర్ శిరీష డిమాండ్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన కమిషనర్ మౌర్య క్షమాపణ చెప్పి ఏమి జరిగిందో విచారణ చేస్తామని చెప్పారు. అయితే దానికి సంతృప్తి చెందని మేయర్ కౌన్సిల్ నుంచి బాయ్ కాట్ చేశారు. దీంతో ఏమి చేయాలో తెలియక... కోరం నిర్ణయం మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు డిప్యూటీ మేయర్ గా ఉన్న ముద్ర నారాయణను మేయర్ గా పెట్టి కౌన్సిల్ పూర్తి చేశారు.తిరుపతి మేయర్ ఉన్న అక్రమంగా భవనాలకు ఎలా అనుమతి ఇచ్చారు. ఇంత కాలం ఏమి చేశారు. అధికారుల పై చర్యలు గతంలో ఎందుకు తీసుకోలేదని కార్పొరేటర్లు చర్చకు దిగారు. మేయర్ హోదాలో సభ నుంచి బాయ్ కాట్ చేయడం ఏంటని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటే అవిశ్వాసం పెట్టి ఆమెను పదవి నుంచి తొలగించాలని పావులు కదుపుతున్నారు. బీసీ (యాదవ్) సామాజికవర్గానికి చెందిన అన్నా అనిత, అన్నిత సంధ్య మేయర్ పదవి కోసం ఎదురుచూస్తుండగా ఇదే అదునుగా భావించి మరింత వేగంగా కార్పొరేటర్లతో చర్చలు జరుపుతున్నారు. మార్చి నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నారు. మిగిలిన 8 నెలల కాలంలో మేయర్ పదవి సొంతం చేసుకోవడం వల్ల ఏమి లాభం ఉంటుందనేది కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఏమి జరుగుతుందో మార్చి వరకు వేచి చూడాల్సిందే.

విద్యార్థినీ విద్యార్థులకు కిట్లను...

## అందజేసిన నల్లారి సోదరులు




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పట్టణంలోని ఉర్దూ జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్, పెన్ను, పెన్సిల్, పేపర్ నల్లారి రియాజ్ ఫైరోజ్ పలువురు ముస్లింలు కిట్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులు చదువుల్లో ముందు చూపుతో రాణించాల ని చదువుకుంటే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ట్రెజరర్ షాజహాన్, సెక్రటరీ మోహుద్దీన్ భాష సుహేల్, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మినిస్టర్ పెందుర్తి వెంకటేష్‌కు స్వాగతం పలికిన...

## ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 22:** శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రోగ్రాం పర్యవేక్షణలో భాగంగా శనివారం రోజు శ్రీకాళహస్తి విచ్చేసిన మినిస్టర్ పెందుర్తి వెంకటేష్ ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ దంపతులు తమ ఇంటికి సాదరంగా ఆహ్వానించి వారిని పూల బొకే తో ఆహ్వానం పలికినారు. శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు,డి.ఎస్.పి నరసింహ మూర్తి హాజరైనారు.

పాలమూరుపై పంతాల్

## బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

మహబూబ్ నగర్ : పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్చగా తరలించుకపోతుంటే ఆపడం చేతగాక? బీఆర్ఎస్ మీద రంకెలేయడమేంటని ప్రశ్నించారు.టీడీపీ, కాంగ్రెస్ పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి. ఇదిచరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి? పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీలదే. ఆ 2 పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది. నువ్వు వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా?? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా..?" అని హరీశ్ రావు ప్రశ్నించారు."పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చి.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. అలాంటి చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెత ను గుర్తు చేస్తోంది. చంద్రబాబుకు ఊడిగం చేసినా మోదీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ రెడ్డికే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు. నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన వ్యక్తివి నువ్వే" అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.